



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 185 | గురువారం 19 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 185 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 19 THURSDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00


## వాణిజ్య ఎల్పీజీ వాడకంపై కేంద్రం కీలక నిర్ణయం



హైదరాబాద్: దేశంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ (ఎల్పీజీ)కు ఎలాంటి కొరత లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రజలు ఆందోళనతో అనవసరంగా ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని భరోసా ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఇవాళ ఒక ప్రకటన విడుదల చేసింది.దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని దాదాపు 40 శాతం పెంచినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఎల్పీజీ సిలిండర్ల డెలివరీలు యథాతథంగా కొనసాగుతున్నాయని, పక్కదారి పట్టకుండా నిరోధించేందుకు ఆన్‌లైన్ బుకింగ్‌లు, డెలివరీ అథెంటికేషన్ కోడ్ వాడకాన్ని పెంచామని వివరించింది. దేశీయ అవసరాలకు సరిపడా పెట్రోల్, డీజిల్ ఉత్పత్తి జరుగుతోందని, వీటి దిగుమతుల అవసరం లేదని పేర్కొంది.అదే సమయంలో వాణిజ్య ఎల్పీజీ వాడకాన్ని తగ్గించి, పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) వైపు మళ్లేలా ప్రోత్సహించే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు 10 శాతం అదనపు వాణిజ్య ఎల్పీజీ కోటాను కేటాయించనున్నట్లు ప్రకటించింది. హోటళ్లు, రెస్టారెంట్లు, ఆసుపత్రులు వంటి వాణిజ్య సంస్థలు పీఎన్జీ కనెక్షన్లు తీసుకోవాలని సూచించింది. ఇందుకోసం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) కంపెనీలు ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నాయని తెలిపింది.ప్రత్యామ్నాయ వంట ఇంధనంగా రాష్ట్రాలకు అదనంగా 48,000 కిలోలీటర్ల కిరోసిన్‌ను కేటాయించామని, గృహ అవసరాలు, సీఎన్జీ రవాణా వంటి కీలక రంగాలకు గ్యాస్ సరఫరాలో ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశవ్యాప్తంగా సీజీడీ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ, పరిశుభ్రమైన ఇంధన వాడకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యమని ప్రభుత్వం వివరించింది.

## మూసీ ప్రాజెక్టు రూ.1.5 లక్షల కోట్ల స్కామ్: కేటీఆర్



హైదరాబాద్: మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏకంగా రూ. 1.5 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై శాసనసభలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ వైఖరిలో పారదర్శకత లేదని నిరసిస్తూ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.ప్రశ్నోత్తరాల సమయంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మూసీ నది పునరుజ్జీవనానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న భారీ దోపిడీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమైతే, దానిని ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. డీపీఆర్ లేకుండానే వేల ఇళ్ల కూల్చివేతకు, భూసేకరణకు ఎలా సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని నిలదీశారు.కేటీఆర్ ఆరోపణలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. ప్రాజెక్టుపై ఎలాంటి దాపరికం లేదని, కేటీఆర్ ఆరోపణలు నిరాధారమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించిన డీపీఆర్ పూర్తయిందని, దాని అంచనా వ్యయం రూ. 6,500 కోట్ల నుంచి రూ. 7,000 కోట్ల వరకు ఉంటుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల 1,435 నిర్మాణాలు ప్రభావితం అవుతాయని, తుది గణన జరుగుతోందని తెలిపారు. బఫర్ జోన్‌లో ఉన్న వారికి బదిలీ చేయగల అభివృద్ధి హక్కులు (టీడీఆర్) ఇస్తామని, భూసేకరణ, పునరావాసం 2013 చట్టం ప్రకారమే జరుగుతుందని హామీ ఇచ్చారు.అయితే, ప్రభుత్వ వాదనను కేటీఆర్ తోసిపుచ్చారు. ముఖ్యమంత్రి బహిరంగ సభల్లో రూ. 1.5 లక్షల కోట్ల ప్రాజెక్టు అంటుంటే, సభలో మంత్రులు కేవలం రూ. 7,000 కోట్లు అని చెప్పడంలోనే వైరుధ్యం కనిపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ గెజిట్ ప్రకారం 10,000 ఇళ్లు కూల్చివేస్తారని, 3,260 ఎకరాల భూమిని సేకరించనున్నారని పేర్కొన్నారు. సింగపూర్, పాకిస్థాన్ వంటి దేశాల్లో నిషేధానికి గురైన 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి డీపీఆర్ బాధ్యతలు ఎలా అప్పగించారని ఆయన ప్రశ్నించారు. 18 నెలలు పట్టే డీపీఆర్‌ను రెండు నెలల్లోనే ఎలా పూర్తి చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, స్పష్టమైన ప్రణాళిక కూడా లేదని, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి ఎలాంటి రుణం మంజూరు కాలేదని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ సమాధానంతో సంతృప్తి చెందని ఆయన, పారదర్శకత పాటించడం లేదని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

## అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్



న్యూఢిల్లీ : అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను దేశం నుంచి పంపించేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం సరికొత్త వ్యూహాన్ని ప్రకటించింది. బలవంతంగా కాకుండా, వారంతట వారే స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లేవారికి భారీ ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. ఇలా వెళ్లేవారికి 2,600 డాలర్లు (సుమారు రూ. 2.40 లక్షలు) 'ఎగ్జిట్ బోనస్'గా ఇవ్వనున్నట్లు వెల్లడించింది.ఈ నగదు ప్రోత్సాహకంతో పాటు, వారి స్వదేశాలకు వెళ్లేందుకు అయ్యే విమాన ప్రయాణ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకునే వారు 'సీబీపీ హోమ్' అనే ప్రత్యేక యాప్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా నమోదు చేసుకున్న వారిని బలవంతపు బహిష్కరణ జాబితా నుంచి తొలగిస్తారు.ఈ కొత్త విధానం వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా భారీ ఆదా అవుతుందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం పేర్కొంది. ఒక వలసదారుడిని బలవంతంగా అరెస్ట్ చేసి, దేశం నుంచి పంపడానికి సుమారు 18,245 డాలర్లు ఖర్చవుతుండగా, ఈ స్వచ్ఛంద పథకానికి కేవలం 5,100 డాలర్లతోనే పని పూర్తవుతుందని తెలిపింది. ఇది అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేస్తుందని వివరించింది.అయితే, ఈ అవకాశాన్ని వినియోగించుకోని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. "గౌరవంగా వెళ్లిపోండి, లేదంటే మేమే పట్టుకుని అరెస్ట్ చేస్తాం. అప్పుడు మళ్లీ అమెరికాలో అడుగుపెట్టలేరు" అని సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ స్పష్టం చేశారు. గతంలో 1,000 డాలర్లుగా ఉన్న ఈ బోనస్‌ను, ట్రంప్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా 2,600 డాలర్లకు పెంచింది. ఇప్పటివరకు ఈ విధానంలో సుమారు 22 లక్షల మంది అమెరికాను వీడినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసుపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ కేసులో అరెస్టైన వారిలో ఎనిమిది మందికి నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. ఇందులో ముఖ్యమంత్రిగా తన ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు.ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశామని అన్నారు. ఏపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు నిబంధనల మేరకు స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. 2028లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు రాబోవని జోస్యం చెప్పారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందుగానే వస్తే సంతోషిస్తామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకుముందు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులతో కలిసి ఆయన అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు పరిచయం చేశారు.

## 71 ఎకరాల వక్ఫ్ భూమిపై నారా లోకేశ కన్ను పడింది: అంజాద్ బాషా

అమరావతి:ముస్లింల పట్ల చంద్రబాబుకు ఉన్నది కపట ప్రేమ అని వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా విమర్శించారు. జగన్ హయాంలో మైనారిటీల సంక్షేమం కోసం రూ. 24,304 కోట్లు ఖర్చు చేశారని కొనియాడారు. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు గౌరవ వేతనం ఇస్తామని జగన్ హామీ ఇచ్చారని... చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే ఇచ్చారని తెలిపారు. 50 ఏళ్లు దాటిన ముస్లింలకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈద్గాలు, ఖబరిస్థాన్ లకు భూములు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. చినకాకాని వద్ద ఉన్న 71 ఎకరాల వక్ఫ్ భూమిపై మంత్రి నారా లోకేశ్ కన్ను పడిందని, పరిశ్రమల పేరుతో ఆ భూములను లాక్కునేందుకు జీవో ఇచ్చారని ఆరోపించారు. రాజధానిలో వేల ఎకరాలు ఉండగా వక్ఫ్ భూములే ఎందుకు కావాలని ప్రశ్నించారు. 1870 మంది హజ్ యాత్రకు వెళ్తే కేవలం 72 మందికే చంద్రబాబు ఆర్థిక సాయం చేశారని... ఈ ఏడాది వెళ్తున్న 2005 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున సాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణం ఇప్పటికీ కాగితాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ముస్లింల విషయంలో చంద్రబాబు ద్వంద్వ వైఖరి అవలంబి, స్తున్నారని విమర్శించారు.అమరావతి:ముస్లింల పట్ల చంద్రబాబుకు ఉన్నది కపట ప్రేమ అని వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా విమర్శించారు. జగన్ హయాంలో మైనారిటీల సంక్షేమం కోసం రూ. 24,304 కోట్లు ఖర్చు చేశారని కొనియాడారు. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు గౌరవ వేతనం ఇస్తామని జగన్ హామీ ఇచ్చారని... చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే ఇచ్చారని తెలిపారు. 50 ఏళ్లు దాటిన ముస్లింలకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈద్గాలు, ఖబరిస్థాన్ లకు భూములు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. చినకాకాని వద్ద ఉన్న 71 ఎకరాల

## దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి నారా లోకేశ్



అమరావతి: దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించారు. మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రి, మంత్రి లోకేశ్ ప్రయాణించారు. అనంతరం ఉండవల్లి నివాసంలో 'దివ్యాంగ శక్తి పథకం' లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ విందు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఆత్మీయంగా పలకరించిన మంత్రి లోకేశ్, తన పక్కన కూర్చొన్న శివనాగరాజు, సౌభాగ్య, ఖాశింబి, అన్నపూ ర్ణమ్మలతో మమేకమై మాటామంతీ కలిపారు. వారితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగుల గౌరవం పెంచాలని, వారిలో పట్టుదల ఎక్కువ అని అన్నారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. వికలాంగుల ఆత్మగౌరవం ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. సమా జంలో కూడా మహిళలను కించపరిచే పదాలను అందరూ విడనాడాలని, ఇందుకోసం తాను పోరాడుతున్నానని అన్నారు.

## పోలవరం నిర్వాసితుల త్యాగం మరువలేనిది.. వారిని గుండెల్లో పెట్టుకుంటాం: సీఎం చంద్రబాబు



అమరావతి: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని, భూములు, ఇళ్లు త్యాగం చేసిన వారిని తమ ప్రభుత్వం గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని సీఎం చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. వారి త్యాగఫలితంగానే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు సాకారం అవుతోందని అన్నారు. ఈరోజు తన క్యాంపు కార్యాలయంలో పోలవరం నిర్వాసితులతో సమావేశమైన సీఎం, భూసేకరణ, పునరావాస ప్యాకేజీ కింద మూడో విడతగా రూ. 226.61 కోట్ల చెక్కును వారికి అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ మొత్తాన్ని నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన డయాఫ్రాం వాల్ పనులు వారం రోజుల్లో పూర్తి కానున్నాయని ఆయన ప్రకటించారు.

**21 నెలల్లో రూ. 1943 కోట్ల పరిహారం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వాసితులకు అండగా నిలుస్తోందని, గత 21 నెలల్లో మూడు విడతల్లో పరిహారం అందించామని సీఎం వివరించారు. 2025 జనవరిలో సంక్రాంతి కానుకగా తొలి విడత రూ. 800 కోట్లు, గత ఏడాది దీపావళికి రెండో విడతగా రూ. 916 కోట్లు, తాజాగా ఉగాది సందర్భంగా మూడో విడతగా రూ. 226.6 కోట్లు జమ చేశామని తెలిపారు. ఈ 21 నెలల కాలంలో మొత్తంగా 26,149 మంది నిర్వాసితులకు రూ. 1943 కోట్లు చెల్లిం చినట్లు స్పష్టం చేశారు. నిర్వాసితుల సంక్షేమం కోసమే రంపచోడవరం నియోజకవర్గాన్ని పోల వరం జిల్లాగా ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

## ఉగాది సందర్భంగా బీజేపీ శ్రేణులకు కీలక సూచనలు చేసిన మాధవ్

అమరావతి: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బీజేపీ కార్యాల యాల్లో ఉగాది వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని మాధవ్ ఆదేశించారు. ప్రతి కార్యాలయం లోనూ పురోహితులను పిలిపించి పూజలు నిర్వహించడంతో పాటు, కొత్త ఏడాది ఫలితాలను తెలిపే పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి జిల్లాలోనూ ప్రధానమైన గ్రామ దేవతలను సందర్శించాలని చెప్పారు. పార్టీ తరపున గ్రామ దేవతలకు సంప్రదాయబద్ధంగా సారె సమర్పించే కార్యక్రమా న్నిచేపట్టా లని సూచించారు. డప్పు వాయిద్యాలు, ఊరేగింపు లతో పండుగను జరుపుకుంటూ స్థానిక ప్రజలతో కలిసి వేడుకల్లో భాగస్వామ్యం కావాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## బడబాగ్నిలో బతుకు 'బండ'లు!

భారత గణతంత్ర రాజ్యం ఆవిర్భవించిన అయిదు సంవత్సరాలకు రెండు ఆధునిక ఉపకరణాలు భారతీయ గృహజీవనంలోకి ప్రవేశించాయి. అవి, ఒకటి ప్రెషర్ కుక్కర్, మరొకటి ఎల్పీజీ సిలిండర్. వీటి మూలాలు విదేశాలలో ఉన్నప్పటికీ, ఆధునిక భారతీయ కుటుంబంలో ఒక అనివార్యమైన భాగంగా, ఒక ఆకాంక్షాత్మక జీవన శైలికి ఆలంబనగా ఉన్నాయి. వంటగలో ఒకటి లేదా రెండు ప్రెషర్ కుక్కర్లు, ఎల్పీజీ సిలిండర్లు ఉండడమనే నేటి భారతీయ కుటుంబ ప్రతిష్ఠ, శ్రేయస్సు, సామాజిక ఆకాంక్షలకు ఒక తార్కాణం. గత శతాబ్ది సినిమాలలో హీరో లేదా హీరోయిన్ కుటుంబ పేదరికాన్ని సూచించేందుకు కట్టెల పొయ్యిపై వంట చేస్తూ, చుట్టుముట్టిన పొగతో ఊపిరాడక సతమతమవుతున్న ఒక మహిళను చూపించడం సర్వసాధారణంగా ఉండేది ఎల్పీజీ సిలిండర్‌కు ఉన్న రాజకీయ ప్రాధాన్యమూ తక్కువేమీ కాదు. గ్రామీణ ?ప్రాంతాల పేద కుటుంబాలకు పరిశుభ్రమైన వంట ఇంధనాన్ని సమకూర్చేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయువై-- దీనిని 2016లో ప్రవేశపెట్టారు) ఆ రాజకీయ ప్రాధాన్యానికి అద్దం పడుతుం. ప్రధానమంత్రి నుంచిఅమితానందంతో, ఎనలేని కృతజ్ఞతా భావంతో ఎల్పీజీ సిలిండర్లు అందుకుంటున్న గ్రామీణ మహిళలను చూపిస్తున్న వాణిజ్య ప్రకటనలు బీజేపీ ప్రచార వ్యూహాలలో అగ్రస్థానంలో ఉండటం రెడ్ సిలిండర్ల రాజకీయ ప్రాధాన్యాన్ని మరింతగా ?విశదం చేస్తోం. అయితే సగటు భారతీయ కుటుంబ శ్రేయస్సుకు దోహదం చేస్తోన్న ఎల్పీజీ ?సిలిండర్ల సరఫరా ఇప్పుడు ప్రపంచ భౌగోళిక రాజకీయాల సుడిలో చిక్కుకుం. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్‌ల యుద్ధం, పర్యవసానంగా హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఇరాన్ ఆంక్షలు విధించడంతో, లక్షలా సామాన్య కుటుంబాల వంటశాలలకూ ఆ యుద్ధతాకిడి చేరిం. భారత్‌కు దిగుమతి అయ్యే ఎల్పీజీలో అత్యధిక భాగం హోర్ముజ్ ?జలసంధి ద్వారానే రవాణా అవుతుం. ఇరాన్ పాలకులు భారత్ గుమతులకు ప్రత్యేక అనుమతినిచ్చినప్పటికీ సమస్య తీవ్రత సత్వరం తగ్గిపోయే కాదు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల అమెరికా, యూరోపియన్ దేశాలలో పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెరుగుదల, వినియోగదారుల ఆగ్రహావేశాలకు ప్రపంచ మీడియా తీవ్ర ?ప్రాధాన్యం ఇస్తోం. కానీ, అభివృద్ధి చెందుతున్న దేశాలపై, మరీ ముఖ్యంగా ఆ దేశాలలోని పేదల బతుకుదెరువుల పైన పడుతున్న యుద్ధ విషమ ప్రభావాల గురించి పట్టించుకోకపోవడం పూర్తిగా గర్హనీయం.ఘన ఇంధనాలను-- వంటచెరకు వాటికొక ఉదాహరణ- మండించడం వాయు కాలుష్యానికి దారితీస్తుం, దీని ?ప్రభావం ప్రజల, ముఖ్యంగా పేదల ఆరోగ్యంపై తీవ్రంగా ఉంటుం. వంట కార్యకలాపాలలో ఉపయోగించే ఘన ఇంధనాల ప్రభావానికి సంబంధించినాలుగు పరస్పర ?ప్రభావమున్న అంశాలు ఉన్నాయి. అవి: వర్గం, కులం, జెండర్, గ్రామీణ-పట్టణ అంతరాలు. ?ఈ ఇంధనాల ఉపయోగం పేదల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుం. ఆర్థిక స్థితిగతులు కాస్త మెరుగ్గా ఉన్న కుటుంబాలపై కూడా దీని ప్రభావం ఉన్నా, పేదలపై ఉన్నంతగా ఉండదు.ఇందుకొక కారణం జనాభా సాంద్రత. గృహ సముదాయాలు కిక్కిరిసి ఉన్న ప్రాతాలలో పేదలు నివసిస్తుంటారు. వారు ఉండే గృహాలు ఇరుకుగా ఉంటాయి. పొయ్యి నుంచి లేచే పొగ ఇల్లంతా వ్యాపించడం పరిపాటి. నిర్దిష్ట గృహంలోనివారే కాకుండా ఆ ప్రాంతంలో నివసిస్తున్న ఇతరులు కూడా ఆ కాలుష్యం బారిన పడతారు. క్విడ్ పెట్రోలియం గ్యాస్ తదితర పరిశుభ్ర ఇంధనాలు అందుబాటులో ఉండడమనేది కులంపై ఆధారపడి ఉన్నదని కూడా ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండిటిలోనూ ఎల్పీజీని ప్రధాన వంటగ్యాస్‌గా ఉపయోగించుకుంటున్న అగ్రకులాల కుటుంబాల శాతం, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తరగతులకు చెంన కుటుంబాల శాతం కంటే మూడు లేదా నాలుగు రెట్లు అధికంగా ఉన్న. ఆయా వర్గాల నివాసస్థలాలు కూడా ఆ వ్యత్యాసానికి కారణమవుతు న్నాయి. గ్రామీణ ప్రాంతాలలో సామాజికంగా అట్టడుగువర్గాల వారుసాధారణంగా ఊరికి దూరంగా నివాసము ంటారు.ఆ ప్రదేశాలకు రవాణా సదుపాయాలు అంతగా ఉండవు. ఎల్పీజీ సిండర్లకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నా, వాటి రవాణాకు పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ కారణంగా పట్టణ ప్రాంతాలలోని పేదల కంటే గ్రామీణ ప్రాంతాల పేదలు ఆధునిక ఇంధనాలపై కాకుండా సంప్రదాయ ఇంధనాలపైనే ఆధారపడడం తప్పనిసరి అవుతోం. వంటగ్యాస్‌ను నిరుపే దలకూ అందుబాటులోకి తీసుకురావడంలో ?సరైన గుర్తింపు పొందలేకపోతున్న సంక్లిష్ట సమస్య ఇ.సంప్రదాయక ఇంధనాల (వంట చెరకు, పిడకలు, పంట అవశేషాలు మొదలైనవి)తో వంట చేసుకునే కుటుంబాలలో పొగ కాలుష్యానికి బాధితులు అవుతున్నది మహిళలు, బాలికలే. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల ?కుటుంబాలలో ఒకే విధంగా ఉంటోం. ఆహారాన్ని తయారు చేసే బాధ్యత పూర్తిగా మహిళల కావడమే ఇందుకు కారణం. కాగా వంటకు ఏ విధమైన ఇంధనాలను ఉపయోగించాలనే నిర్ణయం తీసుకోవడం సాధారణంగా పురుషుల బాధ్యతగా ?ఉంటోం. మన ?సమాజంలో ?సర్వ సాధారణంగా ఉన్న జెండర్ అసమానతల దృష్ట్యా కుటుంబ బడ్జెట్‌లో మహిళా ఆరోగ్యానికి కేటాయింపులకు ?సరైన ప్రాధాన్యం ?లభించడం అరుదు. కుమార్తెలు బాల్యం నుంచే ఇంటి పనులు, ముఖ్యంగా వంట పనుల్లో తల్లికి సహాయపడుతుంటారు. ఈ కారణంగా వారు చిన్న వయసు నుంచే వంటగదిలో పొగ కాలుష్యానికి గురవుతారు. వారిలో చాలామం జీవితాలు ఆ తరువాత కూడా అటువంటి పరిస్థితులలోనే కొనసాగుతాయి.ఇలా అనారోగ్యం పాలయ్యే అవకాశాలను తగ్గించడంతో పాటు వంటగ్యాస్ సౌలభ్యం మహిళలకు మరో శ్రేయోదాయక ప్రయోజనాన్ని కూడా సమకూరుస్తోం. ఎల్పీజీ అందుబాటులో ఉండడం వల్ల వంటచెరకును సేకరించుకోవల్సిన ప్రయాస లేకుండా పోవడంతో పాటు వంట త్వరితగతిన పూర్తవుతుం, ఫలితంగా ?మహిళలకు గణనీయమైన సమయం ఆదా అవుతుం. దీనివల్ల గృహ సంబంధ బాధ్యతల నిర్వహణలో గొడ్డు చాకిరీ, చిరాకులుతప్పిపోయి గృహిణులకు ఖాళీ సమయం లభ్యమవుతోం. ఈ తీరిక సమయాన్ని పఠనం, టీవీ వీక్షణం మొదలైన ఉల్లాసాలకు ఉపయోగించుకునే వెసులుబాటు వారికి కలుగుతోం. ఉల్లాసంగా గడపడం ద్వారా తమ ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబ పోషణకు అదనపు ఆదాయాన్ని సమకూర్చేందుకు కూడా ఆ సమయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోగలుగుతున్నారు. తత్ఫలితంగా తమకొక ఆర్థిక స్వయం ప్రతిపత్తిని సాధించుకోగలుగుతున్నారు. దమ్మిడీ జీతం, భత్యం లేకుండా అరక్షణం తీరిక లేకుండా పొద్దస్తమానం పనిచేస్తున్నా దొరకని ఆర్థిక స్వాతంత్ర్యం వంటగ్యాస్ సదుపాయంతో సమకూరుతున్న సమయ వెసులుబాటుతో లభిస్తుం. ?దీంతో ?తమ జీవనరీతులను స్వయంగా తీర్చిదిద్దుకునే సౌలభ్యం మహిళల ఆత్మగౌరవానికీ విశేషంగా దోహదం చేస్తోంది. మహిళల జీవితాల్లోని ఈ

# అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు అండగా కోన రఘుపతి - లక్ష రూపాయల ఆర్థిక సహాయం

### సర్పంచులు, వైఎస్‌ఆర్సిపి నాయకులతో కలిసి ముందుకు వచ్చిన మాజీ ఉపసభాపతి, మానవతా దృక్పథానికి నిదర్శనం



రాయల్ జర్నలిజం (బాపట్ల ) మార్చి 18 : మానవతా దృక్పథాన్ని ప్రతిబింబిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్‌ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి అండగా నిలిచారు. కర్లపాలెం మండలం పెద్దపులివారిపాలెం సర్పంచ్ అక్కల శ్రీనివాస రెడ్డి కుమార్తెకు శస్త్రచికిత్స నిమిత్తం రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కర్లపాలెం మండలంలోని సర్పంచులు, వైఎస్‌ఆర్సిపి నాయకులతో కలిసి కోన రఘుపతి ముందుండి సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని, కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడాల్సిన అవసరాన్ని గుర్తించి వెంటనే సహాయం అందించడం విశేషంగా నిలిచింది.ప్రజల సమస్యల్లో, ముఖ్యంగా ఆరోగ్య సమస్యల సమయంలో తమవంతు సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కోన రఘుపతి పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబాలు ఒంటరిగా ఉండకూడదని, అవసరమైనప్పుడు సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు."బాధలో ఉన్నవారికి చేయూత ఇవ్వడం మన అందరి కర్తవ్యం. చిన్నారి త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాను" అని కోన రఘుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు, వైఎస్‌ఆర్సిపి నాయకులు కూడా తమవంతు సహకారం అందిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు. కోన రఘుపతి చొరవతో తక్షణ సహాయం అందడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

రాయల్ జర్నలిజం ( దర్శి)మార్చి 18 : దర్శి పట్టణంలోని 18 వ వార్డులో గల జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ను బుధవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమై ఆప్యాయంగా ఆత్మీయంగా వారిని పలకరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న భోజనం నాణ్యత రుచి సరఫరా విధానం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇలా విద్యార్థులతో ఆప్యాయంగా పలకరిస్తూ భోజనం చేయగా పిల్లల ఆనందానికి అవధులు లేకుండా చిరునవ్వులతో చిందులు వేశారు వారిలో ఆనందం వేళ్ళు విరిసింది. మన కూటమి ప్రభుత్వం పిల్లల ఆరోగ్యం, పోషకాహారం పట్ల అత్యంత ప్రాధాన్యతరిస్తూ పాఠశాలల్లో భోజన పథకం అమలు పరిశీలించేందుకు ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ఆదేశానుసారం ప్రజల ప్రతినిధిగా పాఠశాలకు విచ్చేసి పరిస్థితులను తెలుసుకున్నామని ఆమె తెలిపారు.పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యంగా పరిశుభ్రంగా ఉండేలాగా పాఠశాల సిబ్బంది, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆమె ఆదేశించారు.విద్యార్థుల పౌష్టికాహారం అందజేయడం వల్ల వారికి మంచి ఆరోగ్యం ఉంటుందని తద్వారా విద్యలో వాళ్ళు రాణిస్తారని అందుకే మన విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారు నిరంతరం పాఠశాలల పనితీరును పర్యవేక్షిస్తూ ప్రతి పాఠశాలను మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించాలని ఆదేశించారని డాక్టర్ లక్ష్మీ వివరించారు. అదే స్ఫూర్తితో ప్రతి పాఠశాలలో విద్యార్థుల ప్రభుత్వం అందిస్తున్న వసతులు, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల పరిశుభ్రత, తాగునీరు తదితర అంశాలపై శ్రద్ధ వహించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమం లో దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, 28వ వార్డ్ కౌన్సిలర్ నారపుశెట్టి ధనలక్ష్మి, బూత్ ఇంచార్జ్ నారపుశెట్టి శ్రీను,





నారపుశెట్టి శ్రీరామ్ స్థానిక నాయకులు ఉన్నారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి : కలెక్టర్ పి రాజబాబు



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 18 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పిలుపునిచ్చారు. ' ఇంద్రధనస్సు ' పథకంలో భాగంగా దివ్యాంగుల కోసం ఆర్టీసీ బస్సులలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ' దివ్యాంగ శక్తి ' ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని బుధవారం ఒంగోలు ఎంపీ .మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే .బి.ఎన్. విజయ్ కుమార్, ఒంగోలు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ . రాచగర్ల వెంకట్రావులతో కలిసి ప్రకాశం బస్సు స్టేషన్ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం, తాజాగా ఆర్టీసీ బస్సులలో కూడా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది అన్నారు. ' స్త్రీ శక్తి ' పథకానికి వర్తించినట్లుగానే పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితముగా ప్రయాణించవచ్చని చెప్పారు. 40% మరియు అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాగులకు ప్రభుత్వం ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు తోడుగా వచ్చే వారికి 50 శాతం రాయితీ లభిస్తుందన్నారు. ఈ పథకం కింద ప్రకాశం జిల్లాలోని 27 మండలాల పరిధిలో ఉన్న 21,909 మంది దివ్యాంగులలో మహిళలతో పాటు పురుషులకు కూడా ఉచిత ప్రయాణం అందుబాటులోకి వస్తున్నట్లు చెప్పారు. అర్హులైన దివ్యాంగులందరూ ఈ సౌకర్యాన్నీవినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వైకల్య ధ్రువీకరణ కోసం పెండింగ్లో ఉన్న సదరం సర్టిఫికెట్లను కూడా త్వరగా ఇచ్చేలా చర్యలుతీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఎంపీ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి .నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులందరికీ అవసరమైన ఉపకరణాలు ఇచ్చేందుకు మూడు కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అధికారులు నివేదిక రూపొందించినట్లు ఎంపీ చెప్పారు. ఈ మేరకు వివిధ మార్గాలలో నిధులను సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆయన కోరారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపేలా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

దివ్యాంగులతో మూడు మార్గాలలో... ఈ సమావేశం అనంతరం బస్టాండ్ నుంచి కొత్తపట్నం, సంతనూతలపాడు, టంగుటూరు మార్గాలలో దివ్యాంగులతో కలిసి ప్రత్యేక బస్సులలో కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే ప్రయాణించారు. టంగుటూరు మార్గంలో వెళ్లే బస్సులో కలెక్టర్, కొత్తపట్నం మార్గంలో వెళ్లే బస్సులో ఎంపీ, సంతనూతలపాడు మార్గంలో వెళ్లే బస్సులో ఎమ్మెల్యే విజయకుమార్ వెళ్లి, తిరిగి బస్టాండ్ వరకు వచ్చారు.

**కలెక్టరే... కండక్టర్ !!**

దివ్యాంగులతో కలిసి ప్రయాణిస్తున్న కలెక్టర్... ఆ బస్సులో కండక్టర్ గా మారిపోయారు. బస్సులోని దివ్యాంగులకు ఉచిత ప్రయాణ టికెట్లను కలెక్టరే ఇచ్చారు. ముఖ్యమంత్రి తమకు కల్పించిన ఈ సౌకర్యంపై దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. సంకేత భాషతో పాటు తెల్ల కాగితంపై రాసి తమ సంతోషం వ్యక్తం చేశారు.

**కలిసి భోజనం...**

టంగుటూరు మార్గంలో ప్రయాణించిన బస్సులోని దివ్యాంగులకు తిరుగు ప్రయాణంలో ప్రకాశం భవనంలో కలెక్టర్ ప్రత్యేకంగా భోజనము ఏర్పాటు చేశారు. వారితో కలిసి ఆయన భోజనం చేశారు. వారి విద్య, ఇతర ఆసక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, ఆర్.టి.సి. ఆర్.ఎం. సత్యనారాయణ, డి.ఎం. శ్రీనివాసరావు, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముస్లిం పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

రాయల్ జర్నలిజం ( కందుకూరు) మార్చి 18 : ఎం.ఆర్ మానవ హక్కులు మరియు అవినీతి వ్యతిరేక అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ముస్లిం పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ షేక్ షహేన్నా సహకారంతో 12 రకాల వస్తువులను ఒక కిట్టు పేదలకు పంపిణీ యం.ఆర్.హ్యూమన్ రైట్స్. ఏ సి. ఏ కందుకూరు డివిజన్ కమిటీ ఈరోజు ప్రకాశం జిల్లా కందుకూరు తాలూకా కందుకూరు టౌన్ లో ఎం ఆర్ మానవ హక్కులు మరియు అవినీతి వ్యతిరేక అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ముస్లిం పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు షేక్ షహేన్నా సహకారంతో 12 రకాల వస్తువులను ఒక కిట్టుగా తయారుచేసి 15 కుటుంబాలకు అందజేయడం జరిగినది. యం.ఆర్.మానవ హక్కుల & అవినీతి వ్యతిరేక అసోసియేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గుండారెడ్డి.మల్లికార్జున రెడ్డి , జాతీయ బోర్డు ఆఫ్ డైరెక్టర్ రొడ్డా తిరుపతయ్య అనుమతితో ఈ కార్యక్రమం కందుకూరు డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అయిన షేక్ సలాం ఇంటి వద్ద జరిగినది. ఈ సందర్భంగా కందుకూరు డివిజన్ ప్రెసిడెంట్ అయినా ఎస్ డి గౌస్ బాషా మాట్లాడుతూ పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేయుటకు ముందుకు వచ్చిన షేక్ షాహిన్నా కి ధన్యవాదములు తెలుపుతూ వారికి వారి కుటుంబానికి దేవుడు ఆయురారోగ్యాలు కల్పించాలని ఇంకా ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుతూ ఇంకా ఎవరైనా పేదలకు సహాయం చేయదలచిన వారు ముందుకు వస్తే మా అసోసియేషన్ తరపున మేము సహకరించడానికి ముందుంటామని తెలియజేయడం జరిగినది ఇంకా ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులైన మనోహర్ ఆర్ మాధవి మరియు షేక్ మౌలాభిగారు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# రామానగర్‌లో ఇఫ్తార్ విందు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 18: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని దేశాయిపేట పంచాయతీ రామనగర్ నదలి సుభాన్ నగర్ నందు మంగళవారం రాత్రి వేటపాలెం మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ మాబు ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు ఎం ఎం. కొండయ్య, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ పాల్గొని ముస్లిం సోదరులకు ప్రేమతో ఇఫ్తార్ విందును వడ్డించారు. అనంతరం వారితో కలిసి విందు ఆరగించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని, ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కులమతాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి ఉండటమే ప్రధాన లక్ష్యం అని తెలిపి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, కౌతావరపు జనార్ధన్, భరత్, మైనార్టీ నాయకులు షేక్ షమిమ్, తెలుగుదేశం పార్టీ వేటపాలెం మండల సెక్రెటరీ సుభాన్, షేక్ అక్రమ్, మొగల్ అన్వర్ బేగ్, షేక్ ఖాజా మొహిదీన్, షేక్ మఖ్బుల్, సయ్యద్ వసీం, పిచ్చుక సుబ్బారావు, సాంబశివరావు, బుర్ర కవిత, మత పెద్దలు సుభాని అల్ మష్ కురి, మొగల్ జిలాని, షేక్ షఫీవుల్లా, షేక్ షరీఫ్, కీర్తి పూర్ణ, ఆవుల అశోక్, బూసం శ్రీనివాసరావు తదితరులు, పెద్ద సంఖ్యలో ముస్లిములు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ పట్టాభిరామిరెడ్డి మృతి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 18: మండలంలోని పందిళ్ళపల్లికి చెందిన వేటపాలెం మండల మాజీ ఎంపీపీ, సీనియర్ రాజకీయవేత్త రొండా పట్టాభిరామిరెడ్డి (72) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. అతి చిన్న వయసులోనే వేటపాలెం మండలానికి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించి ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన నాయకుడు పట్టాభి. ఆయన మండలంలో సౌమ్య స్వభావం, సేవా భావం, నాయకత్వ లక్షణాలతో మంచి పేరు సంపాదించుకున్న ప్రముఖ వ్యక్తి. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే పందిళ్ళపల్లి గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మరణ వార్త తెలుసుకున్న ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు, చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు తదితరులు పందిళ్ళపల్లిలోని వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సముద్ర తీర ప్రాంతాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి



రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 18 : కొత్తపట్నం మండల పరిధిలోని సముద్ర తీర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా బుధవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, సంతనూతలపాడు శాసన సభ్యులు బి ఎన్ విజయకుమార్, ఎపి పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, అధికారులతో కలసి బోటులో పర్యటించడం జరిగింది. తొలుత వీరు కొత్తపట్నం నుండి సముద్రం వెంబడి వెహికల్స్ లో బయలుదేరి గుండమాల బీచ్ వరకు ప్రయాణించడం జరిగింది. అనంతరం గుండమాల బీచ్ వద్ద బోటులో ఎక్కి గుండమాల బీచ్ నుండి తీర ప్రాంతాలను పరిశీలిస్తూ గుండాయపాలెం బీచ్ వరకు పర్యటించడం జరిగింది. సంబంధిత వివరాలను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగింది.ఈ పర్యటనలో ఆర్ డి ఓ లక్ష్మీ ప్రసన్న, మత్స్య శాఖ జేడీ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఎస్ఈ రవి నాయక్, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్ కుమార్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌష్ భాషా, పర్యాటక శాఖ అధికారి రమ్యశ్రీ,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 18:
నియోజకవర్గంలోని 105 మంది లబ్ధిదారులకు రూ. 64, 38, 468 విలువైన సీఈంఆర్ఎఫ్ చెక్కులను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య బుధవారం కొత్తపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాల నియోజకవర్గం నందు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఏరియా వైద్యశాలలో రూ. 23 కోట్లతో నూతన క్రిటికల్ ప్లేయర్ యూనిట్ హాస్పిటల్ నిర్మిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు మెరుగు కొరకు రూ. 14 కోట్లతో హెల్త్ కేర్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి



సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రామన్నపేట పంచాయతీ పాలకవర్గ పదవీకాలం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 18:
మండలంలోని రామన్నపేట పంచాయతీ పాలకవర్గ పదవీకాలం బుధవారంతో ముగిసింది. పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ప్రెసిడెంట్ కందేటి వెంకట రమణ ఆధ్యక్షతన చివరి మీటింగ్ నిర్వహించారు. అనంతరం పంచాయతీ పాలకవర్గానికి రామన్నపేట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉమ్మిటి శివశంకరరావు భోజనాలు ఏర్పాటు చేయటం జరిగింది. కార్యక్రమంలో వేటపాలెం మండల అభివృద్ధి అధికారి ఎం. రాజేష్ బాబు, వార్డు సభ్యులు, పంచాయతీ ఇంచార్జ్ సెక్రెటరీ మాల్యాద్రి, బిల్ కలెక్టర్ అంకదాసు, వెల్ఫేర్ శ్రీనివాసరావు, హౌసింగ్ మధుబాబు, మహిళా పోలీస్ అంబిక, స్వర్ణ గ్రామం సెక్రటరీ అంజలి, డిఎ మీనా కుమారి, గంగాధర్, నరేంద్ర, శ్రీనివాసరావు, రత్నం, షరీఫ్ పాల్గొన్నారు.

# స్వయం సహాయక కేంద్రాలు సామాజిక అస్త్రాలు



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 18నేడు మహిళలకు అన్ని రంగాలలోను పురుషులతో సమానమైన అవకాశాలు లభిస్తున్నాయని, వారు చురుకైన పాత్రను నిర్వహించినపుడు మాత్రమే మహిళా సాధికారత సాధ్యపడుతుందని, డి.ఆర్.డి.ఏ. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ యు.సుబ్బారావు అన్నారు. జాతీయ సేవ పథకంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాలలో నిర్వహించబడిన ఇంటరాక్షన్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతకు స్వయం సహాయక కేంద్రాలు సామాజిక అస్త్రాలని, ముఖ్యంగా గ్రామీణ మహిళా పురోభివృద్ధికి ఇవి ఎంతగానో దోహదపడతాయని, విద్య, స్వయం ఉపాధి, అక్షరాస్యత వంటి పలు సామాజిక అంశాలపట్ల అవగాహనను పెంచడం, మహిళల గౌరవ మర్యాదలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవడం, వారి సమస్యల పరిష్కారానికి సానుకూలమైన నిర్ణయాలను తీసుకునేలా వారిని ప్రోత్సహించడం చేయాలన్నారు. వారి లక్ష్యాలను సాధించడానికి వారికి మరింత స్వేచ్ఛను ఇవ్వాలని కోరారు. బి.యస్సీ ఏ.జి. మొదటి సంవత్సరం విద్యార్థులతో ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులతో భారత రాజ్యాంగం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగ పరిరక్షణ పట్ల బాధ్యత వహించాలని కోరారు. సమాచార హక్కు చట్టం గురించి వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారులు డా.ఎం.రమాదేవి, డా.సి.సంధ్య రాణి, డా.జి. విజయ్ కుమార్, డా. రవీంద్ర రెడ్డి, డా.షేక్ అబ్దుల్ సలాం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు .... ఎస్పీ ఉమామహేశ్వర్

**పోలీసులు, మీడియా సేవలు ప్రశంసనీయం, శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని పిలుపు**



రాయల్ జర్నలిజం (బాపట్ల ) మార్చి 18 : శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని బాపట్ల జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం సందర్భంగా ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఉగాది పండుగకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఎస్పీ తెలిపారు. హిందూ చంద్రమాన క్యాలెండర్ ప్రకారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగతోనే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 'ఉగాది' అనే పదంలోనే కొత్త ఏడాది ఆరంభ భావం దాగి ఉందన్నారు.పండుగ రోజుల్లో కూడా కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజా రక్షణకే ప్రాధాన్యం ఇస్తూ విధులు నిర్వర్తిస్తున్న జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే పోలీసు ఉద్యోగంలో కూడా తీపి, చేదు, పులుపు, కారం వంటి అనేక అనుభవాలు ఉంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగినప్పుడే నిజమైన ఆనందం లభిస్తుందని ఎస్పీ అన్నారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, పోలీస్ సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.అలాగే సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజలు మరియు పోలీస్ శాఖ మధ్య వారధిగా నిలుస్తున్న మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరంలో మీడియా రంగం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 18:
కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణానికై కల్పిస్తున్న దివ్యాంగ శక్తి పథకాన్ని చీరాల ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య బుధవారం ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి చీరాల నుండి చిన్నగంజాం వరకు ఎమ్మెల్యే కొండయ్య ప్రయాణించారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులకు ఉచిత ప్రయాణాన్ని కల్పించిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు దివ్యాంగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెతెలియజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఇప్పటికే స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళాలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, దివ్యాంగులకు ఇచ్చిన మాట ప్రకారం నేటి నుండి ఉచిత ప్రయాణం కల్పించామని, గత వైసీపీ ప్రభుత్వం దివ్యాంగులను పట్టించుకున్న పాపాన పోలేదని, దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కో ఛైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, ఆర్డివో చంద్రశేఖర్ నాయుడు, డిపో మేనేజర్ శ్యామల, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘన సత్కారం అందుకున్న రచయిత జాలాది మోహన్



రాయల్ జర్నలిజం (ఒంగోలు), మార్చి 18:
తెలుగు ప్రాచీన అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నెల్లూరులో బుధవారం జరిగిన ప్రతిష్టాత్మక పరాభవ ఉగాది కవి సమ్మేళనంలో గత 30 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక, సాహిత్య, సాంస్కృతిక సేవలకు ప్రోత్సాహకంగా ప్రముఖుల సమక్షంలో కవి, రచయిత జాలాది మోహన్‌ను తెలుగు అధ్యయన కేంద్రం నెల్లూరు సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, కవులు, రచయితలు జాలాది మోహన్ ను అభినందించారు.

# బాపట్ల బీచ్‌ల అభివృద్ధికి కార్యాచరణ - శుభ్రత, సదుపాయాలతో పర్యాటక ఆకర్షణగా తీరం



రాయల్ జర్నలిజం (బాపట్ల ) మార్చి 18 : జిల్లాలోని బీచ్‌లను అందంగా, శుభ్రంగా, సురక్షితంగా తీర్చిదిద్దుతూ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. బీచ్‌ల వద్ద చిన్న షెడ్లు, సీటింగ్ చైర్స్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తే పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.బుధవారం రాజధాని అమరావతి నుంచి రెవెన్యూ, ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కోస్తా జిల్లాల కలెక్టర్లతో కలిసి బీచ్‌ల అభివృద్ధిపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టనున్న బీచ్ అభివృద్ధి ప్రణాళికలను కలెక్టర్ వివరించారు.బీచ్ అభివృద్ధికి నూతన విధానాన్ని అమలు చేస్తే పర్యాటకుల రాక పెరగడంతో పాటు ఆదాయ అవకాశాలు విస్తరించే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. గోవాలో మూడు రోజుల పర్యటన సందర్భంగా అక్కడి బీచ్‌ల వద్ద అమలు చేస్తున్న 'బీచ్ షాక్స్' విధానాలను పరిశీలించామని, అదే తరహాలో జిల్లాలో కూడా సదుపాయాల ఏర్పాటుపై సర్వే నిర్వహించామని చెప్పారు.పర్యాటకులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు బీచ్‌ల వద్ద గొడుగులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రామాపురం బీచ్ వద్ద ఇప్పటికే 22 రిసార్ట్స్ ఉన్నాయని, బీచ్ షాక్స్ విధానం ద్వారా మరింత ఆదాయం పొందే అవకాశం ఉందని కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు.సి ఆర్ జెడ్-2019 నిబంధనల ప్రకారం బీచ్‌ల వద్ద షాక్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ప్రభుత్వం ద్వారా లేదా స్థానిక సంస్థల ద్వారా ఈ సదుపాయాల ఏర్పాటుపై వివిధ అంశాలను చర్చించారు.అలాగే బీచ్‌ల వద్ద పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ కాలుష్య నియంత్రణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పర్యాటకులకు పరిశుభ్రమైన ఆహారం, ప్రాథమిక వైద్య సదుపాయాలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పర్యాటక శాఖ అధికారి అలీఅస్గర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# పనుల జాప్యంపై ఫిర్యాదు



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 18: నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించడంపై స్థానిక అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఫిర్యాదు చేశారు. బుర్రావారిపాలెంలో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఆయన బుధవారం కలెక్టరేట్ లో వినతిపత్రాన్ని అందజేశారు. రేపల్లె నియోజకవర్గం లోని నిజాంపట్నం మండలంలో బుర్రావారిపాలెంలో రక్షత మంచినీటి చెరువు అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆయనను కోరారు. ఆ గ్రామ పంచాయతీలోని పలు వీధుల్లో సరైన రోడ్లు, మురుగు కాలువలు, వీధి దీపాల సదుపాయాలు లేవని, ప్రజా మరుగుదొడ్లను నిర్మించడంపై నిధులు కేటాయించాలని కోరారు. గతంలో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు ఎంపీ గ్రాంట్స్ కింద ఇచ్చిన రూ. 30 లక్షల లక్షల్లో రూ. 16 లక్షల పనులు మాత్రమే చేయించి, మిగిలిన రూ. 14 లక్షల పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని, ఆ పనులను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. చెరువు వాలు రివిట్మెంట్ కోసం రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా శుద్ధి జలాల ఫండ్ రూ. 30 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని, ఆ నిధులతో చేయాల్సిన పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. కేసనవారిపాలెంలో జల్జీవన్ స్కీం క్రింద రూ.12 లక్షల నిధులు మంజూరై ఉన్నాయని వెంటనే ఆ పనులు కూడా ప్రారంభించి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద మంజూరు చేసిన రూ.33 లక్షల నిధులను పంచాయతీ భవన నిర్మాణానికి కేటాయించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ భవనం నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, ఉల్చి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**బీసీలపై ఎమ్మెల్యే చొరవ అభినందనీయం**

బిసి సమస్యల పరిష్కారంపై చొరవ చూపుతున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ను ఆయన అభినందించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పరిష్కరించే దిశగా చురుకుగా పనిచేయడాన్ని ఆయన కొనియాడారు. తెదేపా కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యేను కేసన శంకరరావు కలిశారు. పలు విషయాలపై చర్చించారు. ఆయనతో బుడా చైర్మన్ సలగల రాజశేఖర్, ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ ఊట్ల రామారావు, నాటక కళాపరిషత్తు అకాడమి రాష్ట్ర డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, తెదేపా పట్టణ అధ్యక్షుడు గొల్లపల శ్రీనివాసరావు, ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, గౌరవ అధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య తదిరులు ఉన్నారు.

**ముప్పలనేని శ్రీనివాసరావుకు అభినందనలు**

ఆంధ్రప్రదేశ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల ఎంపికైన ముప్పలనేని శ్రీనివాస రావును కలిసి కేసన శంకర్రావు అభినందనలు తెలిపారు. దుశ్శాలువాతో కప్పి సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి, రాణించాలని కొనియాడారు.

# కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పక్షపాతి - ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు




రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 18: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'దివ్యాంగ శక్తి' పథకాన్ని బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఘనంగా ప్రారంభించారు. దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పథకాన్ని ప్రారంభించిన అనంతరం, ఎమ్మెల్యే బాపట్ల బస్టాండ్ నుంచి దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బాపట్ల నుండి పిట్టలవానిపాలెం వరకు ప్రయాణించిన ఆయన, బస్సులో దివ్యాంగుల పక్కన కూర్చుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారితో ఆప్యాయంగా ముచ్చటిస్తూ ప్రయాణం సాగించడం అక్కడి వారిని ఆకట్టుకుంది.తొలుత బాపట్ల పాత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, దివ్యాంగుల కోసం కేటాయించిన బస్సును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బుధవారం మంగళగిరి నుండి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ప్రయాణించి ఈ పథకానికి అంకురార్పణ చేశారు. వారి స్ఫూర్తితోనే బాపట్లలో కూడా మేము ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాం. దివ్యాంగుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. వారికి సామాజిక భద్రతతో పాటు ఆత్మగౌరవాన్ని కల్పించేందుకే ఈ 'దివ్యాంగ శక్తి' పథకాన్ని బుధవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.పథకాన్ని ప్రారంభించిన అనంతరం, ఎమ్మెల్యే సామాన్యుడిలా దివ్యాంగులతో కలిసి బాపట్ల నుంచి పిట్టలవానిపాలెం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణ పొడవునా దివ్యాంగుల పక్కన కూర్చుని, వారి సాధకబాధకాలను, ప్రభుత్వం నుంచి వారు ఆశిస్తున్న సాయం గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. "ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుంది. మీకు వచ్చే సమస్యలను నేరుగా నా దృష్టికి



తీసుకురావచ్చు. ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలు ప్రతి దివ్యాంగుడికి అందేలా చూస్తాం," అని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తమతో కలిసి ప్రయాణించడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పప్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,బిజెపి నాయకులు బాలనారాయణ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, ఆర్టీసీ అధికారులు పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాల వేగంపై కలెక్టర్ ఫోకస్ - వాట్సాప్ సేవల్లో జిల్లా టాప్ త్రీ లక్ష్యం

రాయల్ జర్నలిజం (బాపట్ల ) మార్చి 18 : జిల్లాలో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీసీ హాల్‌లో గృహ నిర్మాణాలు, యూనిఫైడ్ సర్వే, వాట్సాప్ సేవలు, ఆస్తి మరియు ఇంటి పన్ను వసూళ్లపై వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గృహ నిర్మాణ సంస్థ అధికారులు ముమ్మరంగా పని చేసి పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు.గృహ నిర్మాణాలతో పాటు ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు గృహ నిర్మాణ రుణాలు మంజూరు చేయాలని, జిల్లాలో 7419 మంది మహిళలకు రుణాలు అందితే గృహ నిర్మాణ పనులు మరింత పురోగతిలోకి వస్తాయని తెలిపారు.యూనిఫైడ్ సర్వే



పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, ప్రతి మండలంలో రోజుకు కనీసం 1000 కుటుంబాలను సర్వే చేయాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ వాట్సాప్ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, ఈ సేవల వినియోగంలో జిల్లా టాప్-3లో నిలిచేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.వాట్సాప్ సేవల ప్రచారానికి పోస్టర్లు తయారు చేసి జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాలు, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, పంచాయతీరాజ్ కార్యాలయాల్లో ప్రదర్శించాలన్నారు. ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను కూడా సమర్పించాలని ఆదేశించారు.ఆస్తి, ఇంటి పన్ను వసూళ్లలో పురోగతి సాధించేందుకు ప్రతి మండలంలో రోజుకు కనీసం రూ.4 లక్షలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఎల్. ప్రభాకర్ రావు, గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకటేశ్వరరావు, డీడీఓ విజయలక్ష్మి, గ్రామ/వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ మండలాల నుంచి గృహ నిర్మాణ శాఖ ఏఈలు, డీఈలు, ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# శ్రీశైలం వెళ్లే భక్తులకు తీపికబురు.. ఉచితంగా లడ్డూలు, ప్రతి ఏటా ఆ కుటుంబానికి ఆనవాయితీ



అమరావతి :శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు జరుగుతున్నాయి. గత మూడు రోజులుగా వాహనసేవలు నిర్వహిస్తున్నారు. ఉగాది కావడంతో కర్ణాటక నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. అయితే ప్రతి ఏటా ఆనవాయితీని ఈసారి కూడా కొనసాగిస్తున్నారు. ఉగాది రోజు భక్తులకు ఉచితంగా లడ్డూలను పంపిణీ చేయనున్నారు. మహారాష్ట్రకు చెందిన కుటుంబం ప్రతి ఏటా ఈ లడ్డూలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తోంది. నాలుగు తరాలుగా భక్తులకు లడ్డూలు ఇస్తున్నారు.శ్రీశైలం మల్లన్న క్షేత్రం ఉగాది శోభను సంతరించుకుంది. సోమవారం శ్రీశైల ఆలయంలో ఉగాది మహోత్సవాలు ప్రారంభంకాగా.. ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు శ్రీమల్లికార్జున స్వామి, భ్రమరాంబాదేవి అమ్మవార్లకు వాహనసేవలు నిర్వహిస్తున్నారు. ఉగాది ఉత్సవాల్లో భాగంగా శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల అలంకార దర్శనం ఏర్పాటు చేశారు. ఈ నెల 20 వరకు ఉగాది ఉత్సవాలు కొనసాగనున్నాయి. కన్నడ భక్తులు నల్లమల అడవుల ద్వారా పాదయాత్రగా శ్రీశైలం వస్తున్నారు. కన్నడ భక్తులు వేల సంఖ్యలో తరలివస్తుండగా.. వారి దర్శనం, మౌలిక సదుపాయాలు కల్పించారు అధికారులు. అలాగే ఆర్జిత సేవలు, స్పర్శ దర్శనం రద్దుచేశారు. భక్తులందరికీ శ్రీ స్వామి అమ్మవార్ల అలంకార దర్శనానికి ఏర్పాట్లు చేశారు.ఇదిలా ఉంటే.. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునే భక్తులకు మరో తీపికబురు చెప్పారు ఆలయ అధికారులు. ఉగాది రోజున భక్తులందరికి ఉచితంగా లడ్డూ ప్రసాదం అందజేయనున్నారు. తెలుగు సంవత్సరం ఉగాది సందర్భంగా.. మహారాష్ట్ర అక్కల్‌కోట్‌కు చెందిన బసిలింగప్పా కేడిగి కుటుంబ సభ్యులు ఉగాది రోజున ప్రతి భక్తుడికి లడ్డూ ప్రసాదం అందజేయనున్నారు. శ్రీశైలంలో ఉగాదికి ఈ ఉచిత లడ్డూ ప్రసాదాన్ని నాలుగు తరాలుగా భక్తులకు అందజేస్తున్నట్లు కేడిగి కుటుంబ సభ్యులు చెబుతున్నారు.మరోవైపు కన్నడ భక్తులు కంబి(పల్లకి)లు మోసుకుంటూ నల్లమల అడవి మీదుగా పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటున్నారు. ఈ పల్లకిల ముందు తప్పెట దరువులతో, కుంకుమ చల్లుకుంటూ, చిందులు వేస్తూ వేలాది మంది భక్తులు వస్తున్నారు. వృద్ధులు, మహిళలు, చంటిపిల్లల తల్లులు కూడా వందలాది కిలోమీటర్లు నడుచుకుంటూ నల్లమల అడవుల మీదుగా వస్తున్నారు. కొంతమంది కన్నడ భక్తులు కాళ్లకు కర్రలు కట్టుకుని నడుచుకుంటూ వస్తున్నారు. కర్ణాటక నుంచి వస్తున్న భక్తుల రద్దీని దృష్టిని గమనించి అధికారులు ఆలయ పూజావేళల్లో మార్పులు చేశారు. భక్తుల్ని వేకువజాము నుంచే స్వామి అమ్మవార్ల దర్శనానికి అనుమతిస్తున్నారు. మొత్తం మీద శ్రీశైలంలో ఉగాది పండుగ సందడి కనిపిస్తోంది. అంతేకాదు శ్రీశైలానికి భక్తులు భారీగా తరలిరావడంతో రద్దీ కనిపిస్తోంది.. అధికారులు ముందుగానే అక్కడ అవసరమైన ఏర్పాట్లు చేశారు.

# ఉత్తరాంధ్రలో కొత్తగా నేషనల్ హైవే నాలుగు లైన్లుగా..

## రూ.1,670 కోట్లతో.. అందమైన ఘాట్ రోడ్ల మధ్య ప్రయాణం



విశాఖపట్నం: ఏపీలో కోస్తా నుంచి ఉత్తరాంధ్రను కనెక్ట్ చేసే జాతీయ రహదారి 516-ఈ పనులు వేగవంతం చేశారు. ప్రస్తుతం పాడేరు మెయిన్ రోడ్డు పనులు జరుగుతు న్నాయి. అలాగే బైపాస్ పనులు కూడా స్పీడ్ అందుకున్నాయి. ఈ హైవే రాజమహేంద్రవరం నుంచి ప్రారంభమై అందమైన ఘాట్ రోడ్ల మధ్య నుంచి విజయనగరం వరకు వెళుతుంది. పాడేరు దగ్గర రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు ఉండవు.ఏపీలో జాతీయ రహదారుల పనులు వేగవంతం అయ్యాయి. కోస్తా నుంచి ఉత్తరాంధ్రను కనెక్ట్ చేసే జాతీయ రహదారి 516-ఈ (ఛీ 516జు) పనులు వేగవంతం అయ్యాయి. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవేను రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు నాలుగు లైన్లుగా నిర్మిస్తున్నారు. ఈ హైవేను దాదాపు రూ.1,670 కోట్ల అంచనా వ్యయంతో పాడేరు, అరకు వంటి పర్యాటక ప్రాంతాలను కలుపుతూ విస్తరిస్తున్నారు. నేషనల్ హైవే 516-ఈ నిర్మాణంలో భాగంగా పాడేరులోని మెయిన్‌రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. పాడేరు దగ్గర 13 కిలోమీటర్ల బైపాస్‌ను నిర్మిస్తున్నారు. ఈ హైవేలో అందమైన ఘాట్ రోడ్ల మధ్య ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉంటుంది.జి మాడుగుల వైపు నుంచి పాడేరులోని మెయిన్‌రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ రోడ్డు విస్తరణకు సంబంధించి ఇప్పటికే భూసేకరణ పూర్తి చేశారు.. ఆక్రమణల్ని తొలగించి బాధితులకు నష్టపరిహారం డబ్బుల్ని బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పాడేరు మెయిన్ రోడ్డు విస్తరణ పనుల్లో డి గొందూరు వైపు నుంచి రోడ్డును వెడల్పు చేసే పనులు జరుగుతున్నాయి. 34 అడుగులు ఉన్న రోడ్డును 72 అడుగులకు విస్తరిస్తున్నారు. లోతు ఉన్న ప్రాంతాల్లో మట్టితో ఎత్తు చేసే పనులు చేస్తున్నారు. పాడేర్ మెయిన్ రోడ్డు విస్తరణ తర్వాత అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్యలు ఉండవంటున్నారు.పాడేరు గతంలో రెవెన్యూ డివిజన్, ఐటీడీఏ ప్రధాన కేంద్రంగా ఉంది.. అయితే 2022లో జిల్లా కేంద్రం అయ్యింది. అప్పటి నుంచి వాహనాల రద్దీ బాగా పెరిగింది. విశాఖపట్నం వైపు నుంచి ఒడిశాకు వాహనదారులు రాకపోకలకు పాడేరు మీదుగా వెళ్లాల్సిందే. ప్రస్తుతం ఉన్న రోడ్డు ఇరుకుంగా ఉండటంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. అయితే ప్రస్తుతం మెయిన్‌రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నారు. జాతీయ రహదారి 516-ఈ రాజమహేంద్రవరం నుంచి రంపచోడవరం మీదుగా కొయ్యూరు, చింతపల్లి, లంబసింగి, పాడేరు, అరకు, తడిపూడి మీదుగా విజయనగరం వరకు వెళుతుంది. ఈ హైవేను 6 బ్లాకులుగా విభజించారు. మొత్తం మీద ఈ హైవే పనుల్ని మరింత వేగవంతం చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు.

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు - 7,338 సిలిండర్లు సిద్ధంగా ఉన్నాయని డీఎస్ఓ స్పష్టం



రాయల్ జర్నలిజం (బాపట్ల ) మార్చి 18 : జిల్లాలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని, వినియోగదారుల అవసరాలకు సరిపడా ఎల్పీజీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి జమీర్ బాషా తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 7,338 గ్యాస్ సిలిండర్లు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గ్యాస్ సరఫరాపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. అసత్య ప్రచారాల వల్ల అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.జిల్లాలోని 27 గ్యాస్ ఏజెన్సీల పనితీరును పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామని, డివిజనల్ స్థాయిలో కూడా పర్యవేక్షణను బలోపేతం చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా మరియు డివిజనల్ స్థాయిలలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.వినియోగదారులు గ్యాస్ సరఫరా సంబంధిత వివరాలు, సమస్యలపై సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నంబర్ 94932 47765 ను సంప్రదించాలని సూచించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డీఎస్ఓ స్పష్టం చేశారు.

# 'పరాభవ నామ సంవత్సరం' అంటే అవమానాలు, ఓటములు కాదు.. పండితులు చెప్పిన ఆసక్తికర విషయాలు



అమరావతి :తెలుగు వారంతా ఈ నెల 19న ఉగాదిని ఘనంగా జరుపుకోనున్నారు. కొత్త తెలుగు సంవత్సరం పరాభవ నామ సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్నారు. అయితే పరాభవ నామ సంవత్సరం అనగానే కొత్త ఏడాదిలో చాలామంది ఓటములు, అవమానాలు తప్పవా అనే చర్చ జరుగుతోంది. దీంతో పరాభవ నామ సంవతర్సం అర్థం గురించి చాలామంది ఆరా తీస్తున్నారు. పరాభవ నామ సంవత్సరం అసలు అర్థం ఏంటో పండితులు వివరించారు.తెలుగు రాష్ట్రాలతో పాటుగా ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఉగాది జరుపుకోబోతున్నారు. ఈ నెల 19 (గురువారం) తేదీన కొత్త తెలుగు సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నారు. ఈ నూతన సంవత్సరం పేరు పరాభవ నామ సంవత్సరం కాగా.. పరాభవ అనగానే చాలామందికి ఎన్నో అనుమానాలు మొదలయ్యాయి. చాలామంది పరాభవం అంటే ఈ ఏడాది మొత్తం అవమానాలు ఎదురవుతాయా అంటూ ఆరా తీస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా పరాభవ నామ సంవత్సరంపై చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో పరాభవ నామ సంవత్సరం గురించి వివరిస్తూ సోషల్ మీడియాలో ఓ నెటిజన్ ట్వీట్ చేశారు.ఈ నెల 19న తెలుగువారికి పరాభవ నామ సంవత్సరం పరిచయం కాబోతోందని.. పరాభవ అంటే అవమానాలు ఎదురవుతాయని చాలామంది అనుకుంటున్న విషయాన్ని ప్రస్తావించారు. పేరులోనే పరాభవం ఉండటంతో.. పరాభవ నామ సంవత్సరంలో పరాభవాలు అధికంగా ఉంటాయిని దాని అర్థం కాదన్నారు. 'పరాభవలో పరా అంటే పరా భట్టారిక(లలిత దేవి) భవ అంటే సాక్షాత్తు భవుడు, పరమశివుడు. అంటే ఈ సంవత్సరం ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులు, సామరస్య స్వరూపముతో, తమ బిడ్డలు రక్షిస్తారని అర్థం' అని వివరించారు. పరాభ పేరుతో ఈ సంవత్సరం పేరు విని చాలామంది భయపడుతున్నారని.. ఎలాంటి ఆందోళన, భయం అవసరం లేదన్నారు. 'పార్వతి పరమేశ్వరుని భక్తితో కొలుద్దాం.. సత్య, ధర్మ, భక్తి మార్గంలో ఉందాం. అమ్మవారి అయ్యవారి రక్షణ పొందడం కోసం, సకల శుభాల కోసం, ప్రశాంత జీవనం కోసం, పండితులు లోతుగా దీని అర్థం తెలుసుకుని మనందరికీ తెలియజేసిన విషయం' అని పరాభవ నామ సంవత్సరం గురించి వివరించారు.పరాభవ సంవత్సరానికి మరో అర్థం కూడా చెబుతున్నారు. ఈ పరాభవ తెలుగు పంచాంగం ప్రకారం 60 ఏళ్ల చక్రంలో 40వ సంవత్సరంగా వివరిస్తున్నారు. పరాభవం అనగానే ఓటమి, అవమానంగా భావించకూడదని.. జ్యోతిష్య శాస్త్ర పరం అర్థం వేరేగా ఉందన్నారు. పరాభవంలో 'పరా' అంటే గొప్పది, అత్యున్నతమైనదిగా అర్థం చెబుతున్నారు. 'భవ' అంటే పుట్టుక, స్థితి అని చెబుతున్నారు. ఈ రెండు కలిపితే (పరాభవ) గొప్ప స్థితిని పొందేది అంటూ వివరిస్తున్నారు. వాడుక భాషలో పరాభవం అనగానే ఓటమి, అవమానం అని చెబుతుంటారు. తెలుగు సంవత్సరానికి పరాభవ పేరు పెట్టడం వెనుక ఉన్న ఉద్దేశం వేరు.ఈ తెలుగు సంవత్సరంలో జన్మించేవారు, ఏవైనా పనులు చేసేవారు అహంకారాన్ని వదిలేసి, వినయంతో ఉంటారని చెబుతారు. ఒక్కమాటలో చెప్పాలంటే అహంకారానికి ఓటమి, జ్ఞానం విజయం సాధించడమే అసలైన పరాభవం. ఈ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలకు ధర్మంపై ఆసక్తి పెరగడంతో పాటుగా కొత్త మార్పులకు శ్రీకారం చుడతారు. పరాభవ నామ సంవత్సరంలో అజ్ఞానంపై జ్ఞానం విజయం సాధిస్తుంది. ఈ పరాభవ నామ సంవత్సరంలో వచ్చే మార్పులు మనిషిని మరింత దృఢంగా మారుస్తాయి. ఈ పరాభవ నామ సంవత్సరం 1966-67 మధ్య వచ్చింది.. మళ్లీ ఇప్పుడు 2026లో రాబోతోంది.

# ఐదుగురు జూదరులు పోలీసుల దాడి అరెస్ట్



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 18:
మండలంలోని నక్కలవారిపాలెం వద్ద పొలాల్లో జూదం చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.11200 నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, ఆరు బైక్లు స్వాధీనం చేసుకున్నారు.

# కల్తీ ఆహారంపై చర్యలు

రాయల్ జర్నలిజం (రేపల్లె), మార్చి 18:
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు, కార్యక్రమాల భాగంగా బాపట్ల జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు రేపల్లెలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి పి. ప్రణీత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ బి. వేణుగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వాసవి ఫుడ్ కోర్ట్‌లో హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపుల యజమానులతో సమావేశం నిర్వహించి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రుకో (=వజూబతీజూశీంవస ఖంవస జశీశీఎఱఅస్త్ర ూఱశ్రీ) అమలు, వాడిన నూనె వినియోగం, టిపిసి స్థాయిల పర్యవేక్షణపై సూచనలు చేశారు. అలాగే ఆహార పదార్థాల్లో సింథటిక్ కలర్స్, ఎం ఎస్ జి వంటి ఫుడ్ అడిటివ్స్ వినియోగం పరిమితులు, సరైన విధానంపై వివరించారు. లైసెన్సింగ్‌కు సంబంధించిన షెడ్యూల్ ×ం ప్రకారం పరిశుభ్రత, పారిశుద్ధ్య ప్రమాణాలను పాటించాల్సిన అవసరాన్ని ప్రణీత్ వివరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని కళ్యాణ మండపంలో రిటైల్, హోల్‌సేల్ కిరాణా వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్షిత ఆహార పదార్థాల విక్రయంపై దృష్టి సారించాలని సూచించారు. రంగులు కలిపిన బెల్లం, ధనియాలు, పాన్ గింజలు (బీటెల్ నట్స్), పప్పులు విక్రయంపై నిషేధం విధించబడినట్లు తెలియజేశారు. ఈ మేరకు వ్యాపార సంఘాలు స్వచ్ఛందంగా



నిషేధ ప్రకటనలు చేయాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నాణ్యమైన, సురక్షిత ఆహార పదార్థాల విక్రయానికి వ్యాపారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# 'We Sincerely Thank India': Iran Thanks India For 1st Medical Aid Shipment To Iran As Conflict Continues



As tensions continue in the Middle East, India has taken a humanitarian step by sending its first shipment of medical aid to Iran. The assistance arrived on Wednesday, as the conflict involving Iran, Israel, and the United States entered its 19th day.The medical supplies were delivered to Iranian Red Crescent Society in Tehran. The aid is expected to help hospitals and emergency teams manage the growing number of injured people.In a statement, the Embassy of Iran in India thanked India for its support."We sincerely thank the kind people of India," the embassy said, acknowledging the gesture as a sign of goodwill and humanitarian cooperation.India's decision to send medical aid comes at a time when the region is facing heavy violence and rising casualties. Hospitals in affected areas are under pressure, and there is a growing need for medical supplies and emergency care.By sending aid, India has shown its commitment to helping those in need, regardless of political tensions.The ongoing conflict between Iran, Israel, and the United States has intensified over the past few weeks.Airstrikes, missile attacks, and rising hostilities have led to significant damage and loss of life. Civilians have been among the worst affected, with many injured or displaced.The Iranian embassy also shared footage showing the arrival and handling of the medical aid sent by India. The visuals highlighted boxes of supplies being received and processed by relief teams.India has often stepped forward to provide humanitarian aid during international crises. Whether through medical supplies, disaster relief, or evacuation missions, the country has maintained a consistent role in global support efforts.This latest move continues that tradition, focusing on saving lives and easing suffering during difficult times.India's medical aid shipment to Iran comes as a timely and important step amid an escalating conflict. While the situation in the region remains tense, such humanitarian efforts offer some relief to those affected.As the conflict continues, more international support may be needed to address the growing humanitarian challenges.

# TMC Vs BJP Manifestos And The Big Assurances Made So Far

The 2026 West Bengal Assembly election is shaping into a contest over trust in promises as much as seats. The Trinamool Congress and the Bharatiya Janata Party are testing different ways to persuade voters, with welfare schemes, government jobs, women-focused benefits and land policy all turning into core campaign currency.Unlike many state polls, the two main parties are not matching each other with simultaneous, detailed manifestos. The BJP has already framed a clear statewide promise sheet, while the TMC is stressing continuity of welfare, local assurances and targeted social outreach instead of a single, headline-heavy document.The TMC is entering the 2026 contest as a three-term incumbent, asking voters to remember past delivery. The party is signalling that its welfare architecture will stay in place, that beneficiary lists will remain protected, and that any corrections will be done seat by seat rather than through a dramatic policy reset.Instead of placing all weight on one manifesto launch, the TMC is relying on an accumulated record of schemes and benefits. Party messaging indicates that local grievances will be handled constituency-wise, with sitting MLAs changed where needed, and that specific social groups, including SC and ST communities, will receive continued targeted attention.

# Amidst H1B Uncertainty, What's The Way Out For Indians?




It is already known that the United States immigration authorities have started to reprimand the working population. In the meanwhile, the Trump administration has started to cut down on the H1B Visa prospect as well.H1B visa delays in the United States are leaving thousands of Indian tech professionals stranded in India, creating uncertainty around careers and finances. A recent case has now gone viral after one such techie shared a surprisingly positive perspective amid the crisis.The professional, stuck in India while waiting for a visa stamping appointment, calculated his savings to understand how long he could sustain himself without returning to the US.With around 120,000 dollars in savings, he compared his monthly expenses in both countries. While his US lifestyle costs nearly 1950 dollars in rent alone, he estimated that living in Bengaluru would cost him around 1 lakh rupees per month.Based on this calculation, he realised he could manage expenses in both countries for a few months and, once his US commitments end, survive in India for nearly nine years without any income.This comes at a time when H1B visa appointments across India are facing massive backlogs, with many interview dates pushed as far as 2027 due to increased scrutiny and limited processing capacity.While the situation continues to create anxiety among professionals, this techie's financial breakdown has offered a rare sense of reassurance.It highlights how years of earnings in the US, combined with India's relatively lower cost of living, can provide a temporary safety net during an otherwise stressful phase.

# What If War Continues 1 More Week? How Much Cost?



The ongoing conflict between Iran and the United States has started to create a huge global mess, and the repercussions are being filled in India to the shortage in supply of oil and gas.The ongoing West Asia war is already showing early signs of economic stress, and experts warn that if it continues even for another week, the impact could intensify significantly, especially for countries like India.The biggest concern is crude oil. With nearly 85 to 90 percent of its oil imported, India is highly vulnerable to supply disruptions.Any prolonged conflict, particularly around the Strait of Hormuz, can sharply push prices higher, increasing the country's import bill and widening the trade deficit.Recent trends already show the pressure building. Oil prices have surged due to supply uncertainty, while the rupee has weakened and inflation risks are rising.Economists warn that even a short extension of the conflict could push fuel prices higher, which would directly affect transportation, food costs, and overall living expenses.If the war continues beyond a week, the ripple effects could deepen. India's GDP growth may take a hit, inflation could rise above comfort levels, and sectors like manufacturing, aviation, and logistics would face cost pressures. Even a 10 percent rise in oil prices can reduce GDP growth and increase inflation noticeably.Globally, the situation is already tense, with fuel shortages and emergency measures being reported in nearby regions.In simple terms, a longer war means costlier fuel, higher inflation, weaker currency, and slower economic growth, making it a serious concern if the conflict does not ease quickly.

# Pakistan Attack Killed 400: How India Reacted?




It is already known that the global conflict between Pakistan and Afghanistan has started to have severe repercussions. Now things have been taken to a new league altogether, and India has expressed its reaction to the same.India strongly condemned the recent attack carried out by Pakistan, calling it a cowardly act targeting innocent civilians. Officials stated that such actions, especially those aimed at civilian areas, are unacceptable and pose a serious threat to regional peace and stability.According to Indian authorities, the attack reflects a disturbing pattern of irresponsible behavior that violates international norms.They emphasized that targeting non military zones not only escalates tensions but also undermines efforts to maintain harmony in the region.India's response highlighted concerns over the safety of civilians and the need for accountability. Officials warned that repeated incidents of this nature could further strain already fragile relations between India and Pakistan.The situation along the border is being closely monitored, with security forces remaining on high alert.The government also urged the international community to take note of the incident and strongly condemn such acts. It stressed that promoting or supporting violence in any form must be discouraged to ensure long term peace.Overall, the incident has once again intensified tensions in South Asia, with India making it clear that it will not tolerate attacks on civilians and expects responsible conduct from its neighboring country.

# MP Says He Wants Heroine, Shocking Reactions!



It is becoming increasingly common for politics and cinema to be often interlinked. A fresh political controversy has erupted in Tamil Nadu after an unusual remark by AIADMK MP Shanmugam targeting Chief Minister M. K. Stalin.During a recent discussion, Shanmugam took a dig at the state government's initiatives and made a surprising reference to actress Nayanthara. In a sarcastic tone, he remarked that instead of current measures, he would prefer Nayanthara, triggering strong reactions across political and public circles.The comment quickly went viral, drawing criticism for dragging a film personality into a political debate. Several leaders and observers called the remark unnecessary and inappropriate, arguing that public discourse should remain focused on governance and policy matters rather than personal or celebrity references.The ruling DMK camp did not take the statement lightly, with party members condemning the comment and accusing the opposition of lowering the standard of political conversations.Supporters of the government defended Stalin's initiatives, stating that such remarks were attempts to divert attention from developmental efforts.Meanwhile, the controversy has sparked wider debate on the intersection of cinema and politics in Tamil Nadu, where film personalities often hold significant influence. However, critics stress that using celebrity names in a mocking or casual manner during serious discussions only undermines the dignity of political platforms.As the issue continues to gain traction, it remains to be seen whether further clarification or escalation will follow from either side.

# Why Dubai Economy Collapsing Badly Now?




For many decades, Dubai has been promoted as one of the global destinations, and in accordance with this country has been booming with a strong economy. But this economy is collapsing very badly now, and let us have a look into the story.The economy of Dubai is facing one of its most testing phases in recent history, with multiple pressures building up across key sectors.Once known for rapid growth and luxury driven expansion, the city is now witnessing signs of strain due to global uncertainties and regional instability.A major concern is the slowdown in real estate, which has traditionally been a backbone of Dubai's economic strength. Property demand is showing fluctuations, while rising costs and cautious investor sentiment are impacting new developments.At the same time, tourism, another vital pillar, is experiencing uneven recovery as global travel patterns shift and competition from other destinations increases.Business activity is also feeling the heat. Companies are becoming more conservative in spending, and some sectors are seeing reduced profit margins. The rising cost of living is adding further pressure, affecting both residents and expatriates, many of whom are reconsidering long term plans in the city.External factors, including geopolitical tensions and fluctuations in global markets, are adding to the uncertainty.While United Arab Emirates authorities continue to introduce reforms and diversification strategies, the current situation suggests that Dubai may need time to regain its earlier economic momentum and stability.

# Telugu Man Arrested in Child Assault Case In Mexico!



Find the largest section of the Telugu population travels to the United States for better employment opportunities, there is this small segment that travels to Mexico.A 26 year old Telugu man, Nagaraju Balkam, has been arrested in Santa Fe on serious charges related to physical exploitation of minors, according to local law enforcement officials.Authorities revealed that the arrest followed a detailed undercover operation carried out by the Special Victims Unit. Officers reportedly used fake online profiles to engage with the suspect over a period of time, gathering crucial evidence through digital conversations. These interactions ultimately led to the identification and arrest of Nagaraju Balkam.Police officials stated that the charges against him are severe and fall under child exploitation laws, which carry strict legal consequences in the United States. Investigators are also examining whether the accused may have been involved in a wider network or similar activities beyond the initial findings.The case has drawn attention due to the methodical approach used by the Special Victims Unit, highlighting the growing role of cyber surveillance in tracking and preventing crimes involving minors. Authorities have reiterated their commitment to protecting children and urged the public to remain cautious about online interactions.Further legal proceedings are expected in the coming days as the accused remains in custody.

# Shocking Death Of Telugu Guy In Mexico!



Over the last few years, North America has been witnessing a significant fear of Indian population that has been travelling to the countries across the continent. And now, a shocking and mysterious death of a Telugu NRI in Mexico has triggered concern among the Indian diaspora, especially in Andhra Pradesh.According to latest reports, a man identified as Venkata Dharma Rao, originally from Mang alagiri, was found dead at his residence in Ciudad Juárez, Mexico under unclear circumstances. He had been working as an engineer with a private firm and was reportedly staying with friends.The incident came to light only after one of his friends informed the family in India over a phone call. What has made the case more disturbing is the lack of clarity surrounding the cause of death.Reports indicate that his roommates found him unconscious, with foam coming out of his mouth, raising suspicions about possible medical or unnatural causes.Family members are said to be in deep shock and distress, struggling to gather complete information. Adding to their anxiety, the roommates who were present at the time are reportedly not responding to calls, further deepening the mystery.This incident once again highlights a worrying pattern of sudden and unexplained deaths among Telugu NRIs abroad. With limited immediate access to information and support, families back home often face immense emotional and logistical challenges in such situations.


# Uncertainty And Pressure Destroying Indian Families In USA?



On the last decade, several lakhs of Indian people, including families had been travelling to the United States for employment opportunities and better living conditions.But now, a growing sense of unease is emerging among NRI families in the United States, with several recent incidents and lifestyle concerns raising serious questions about long term peace and stability.According to reports, many NRIs are increasingly feeling the pressure of living abroad. One of the biggest issues continues to be visa uncertainty. Professionals on H1B and similar work permits often live with constant anxiety over renewals, job security, and immigration rules, which directly impacts family stability and future planning.Beyond legal stress, emotional and social challenges are also surfacing. Many NRIs report a lack of strong social connections and a sense of isolation despite financial success. Discussions online reveal that life in the US can feel structured and career driven, but lacking the warmth, spontaneity, and community bonding that many experience in India.Rising living costs, especially in major US cities, are another concern. Even high earning professionals are finding it difficult to save comfortably while managing rent, healthcare, and education expenses. This financial pressure adds to the overall stress on families.Adding to these concerns are recent reports of sudden deaths, crimes, and safety related incidents involving Indian nationals, which are amplifying fear among families back home.As a result, a noticeable trend is emerging where some NRIs are considering returning to India, prioritizing mental peace, family proximity, and stability over higher salaries abroad.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# పాకిస్థాన్‌కు ముంబై ఇండియన్స్ క్రికెటర్ స్ట్రాంగ్ వార్నింగ్!



అఫ్గానిస్తాన్ రాజధాని కాబూల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ వైమానిక దాడుల్లో దాదాపు 400 మందికి పైగా మరణించగా.. మరో 250 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణానికి పాకిస్థాన్ సైన్యమే కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపిస్తుండగా.. పాక్ దీనిని ఖండించింది. ఈ అమానుష చర్యపై అఫ్గాన్ యువ సంచలనం, ముంబై ఇండియన్స్ అల్లా ఘజన్‌ఫర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా, ఇంటర్వ్యూలలో తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ పాకిస్థాన్‌ను హెచ్చరించాడు. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించాలని అంతర్జాతీయ సమాజాన్ని అఫ్గాన్ స్పిన్నర్ ఘజన్‌ఫర్ కోరాడు. ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన అల్లా ఘజన్‌ఫర్ పాక్ చర్యను తీవ్రంగా తప్పుబట్టాడు. "ఇక్కడ ఉన్న ప్రజల వద్ద చికిత్స చేయించుకోవడానికి కనీసం డబ్బులు కూడా ఉండవు. అలాంటి నిస్సహాయులు ఉన్న ఆసుపత్రిని లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దారుణం. అమాయకులను అమరవీరులుగా చేయడం అఫ్గాన్ ప్రజలు ఎప్పటికీ అంగీకరించరు. పాకిస్థాన్ ఇలాంటి పిరికిపంద చర్యల ద్వారా ఏం నిరూపించాలనుకుంటోంది?" అని ఘజన్‌ఫర్ ప్రశ్నించారు. అంతేకాకుండా అఫ్గాన్ చరిత్రను గుర్తుచేస్తూ.. పరిస్థితులు గనుక మళ్లీ మొదటికి వస్తే అది పాకిస్థాన్‌కు చాలా దారుణమైన కాలం అవుతుందని హెచ్చరించాడు.ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరపున బరిలోకి దిగబోతున్న అల్లా ఘజన్‌ఫర్.. భారత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు. అఫ్గానిస్తాన్‌కు భారత్ అత్యంత సన్నిహిత మిత్రుడని పేర్కొంటూ.. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అంతర్జాతీయ సమాజం ఏకమై అఫ్గాన్ ప్రజలకు అండగా నిలవాలని కోరాడు. ముఖ్యంగా భారత్ వంటి పెద్ద దేశాలు ఈ అంశంపై జోక్యం చేసుకుని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని ఆయన విన్నవించారు.కేవలం గజన్ఫర్ మాత్రమే కాకుండా, అఫ్గాన్ స్టార్ క్రికెటర్లు రషీద్ ఖాన్, మహ్మద్ నబీ కూడా ఇప్పటికే ఈ దాడిని ఖండించారు. క్రీడలు శాంతిని ప్రబోధిస్తాయని, కానీ తమ సొంత దేశంలో అమాయకులు బలైపోతుంటే చూస్తూ ఊరుకోలేమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో, అఫ్గాన్ క్రికెటర్ల నుంచి వచ్చిన ఈ స్పందన క్రీడా, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. యుద్ధం, హింస వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అల్లా ఘజన్‌ఫర్ కోరాడు. ప్రపంచ దేశాలు మౌనం వీడి అఫ్గాన్ ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆయన తన పోస్ట్‌లో ఆవేదన వ్యక్తం చేశాడు.

# కూల్ కెప్టెన్ మరో కోణం.. ధోనికి ఆ అలవాటు ఉందా?

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో క్రికెట్ వర్గాల్లో ఓ పాత ముచ్చట ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. టీమిండియా మాజీ కెప్టెన్, సీఎస్కే దిగ్గజం ఎంఎస్ ధోనీకు ఉన్న అలవాట్ల గురించి తాజాగా ఇంగ్లాండ్ క్రికెటర్ సామ్ బిల్లింగ్స్ కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నాడు. ధోనీకి హుక్కా(షీషా) తాగా అలవాటు ఉందని గతంలోనే మైఖేల్ హస్సీ వంటి వారు చెప్పినప్పటికీ.. ధోనీ గదిలో ఈ సెటప్‌ను ఎవరు చూసుకునేవారో సామ్ బిల్లింగ్స్ తాజాగా వెల్లడించారు.సామ్ బిల్లింగ్స్ ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. ధోనీకి హుక్కా అంటే చాలా ఇష్టమని, ఆయన హోటల్ గదిలో ఎప్పుడూ హుక్కా సిద్ధంగా ఉండేదని తెలిపారు. అయితే ఆ హుక్కాను రెడీ చేసే బాధ్యతను ఓ యువ భారత ఫాస్ట్ బౌలర్ తీసుకునేవాడని.. ఆయన ధోనీకి 'షీషా మ్యాన్' అని బిల్లింగ్స్ చమత్కరించాడు. ఆ ఆటగాడు మరెవరో కాదు.. టీమిండియా పేసర్ ఖలీల్ అహ్మద్. ధోనీ రూమ్‌లో హుక్కా సెటప్‌ను పర్యవేక్షించడం ఖలీల్ అహ్మద్ పని అని బిల్లింగ్స్ నవ్వుతూ గుర్తు చేసుకున్నాడు.ధోని వ్యక్తిత్వం గురించి చెబుతూ సామ్ బిల్లింగ్స్ మరిన్ని విశేషాలను పంచుకున్నాడు. ఎంఎస్ ధోని తన స్టార్‌డమ్ కారణంగా బయట తిరగలేరు కాబట్టి.. తన హోటల్ గదిని ఎప్పుడూ తెరిచే ఉంచుతాడని వెల్లడించాడు. యువ ప్లేయర్లు ఎవరైనా సరే సంకోచం లేకుండా ఆయన గదిలోకి వెళ్లొచ్చని.. అక్కడ కూర్చుని ధోనీతో క్రికెట్ ముచ్చట్లు లేదా ఇతర విషయాలు చర్చించవచ్చని సామ్ బిల్లింగ్స్ పేర్కొన్నాడు. తాను కూడా ధోనీతో కలిసి ఆయన గదిలో మాంచెస్టర్ యునైటెడ్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లను వీక్షించేవాడినని బిల్లింగ్స్ తెలిపాడు.ధోనీ నాయకత్వ శైలి గురించి మాట్లాడుతూ.. ఆయన చాలా ప్రశాంతంగా ఉంటాడని, ఒతటి కూల్ వ్యక్తిని తాను ఇప్పటివరకు చూడలేదని బిల్లింగ్స్ ప్రశంసించాడు. సీఎస్కే జట్టులో ఓ సూపర్ స్టార్ హోదా ఉన్నప్పటికీ.. అందరితోనూ చాలా ఈజీగా కలిసిపోతాడని కొనియాడాడు. సామ్ బిల్లింగ్స్ 2018, 2019 సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడి, జట్టు విజయాల్లో తనవంతు పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మొత్తానికి ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు ధోనీకి సంబంధించిన ఈ 'హుక్కా' రహస్యం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ధోనీ మైదానంలో ఎంత క్రమశిక్షణతో ఉంటారో, బయట తన జట్టు సభ్యులతో అంత సరదాగా గడుపుతారని ఈ కామెంట్స్ మరోసారి నిరూపిస్తున్నాయి.


# అత్యంత ధనవంతుల జాబితాలో సౌత్ లేడీ స్టార్స్.. హైయెస్ట్ ఎవరంటే?



సినీ ఇండ్రస్ట్రీ లో కథానాయికలు కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, బాక్సాఫీస్ వద్ద తమకంటూ ఒక ప్రత్యేక మార్కెట్‌ను సృష్టించుకున్నారు. సంపాదనలో కూడా హీరోలకు గట్టి పోటీనిస్తూ భారీ ఆస్తులను కూడబెడుతున్నారు. నయనతార నుంచి సమంత వరకు, రష్మిక మందన్న నుంచి త్రిష వరకు టాప్-7 ధనవంతులైన నటీమణుల జాబితా ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మార్చి 2026 నాటి అంచనాల ప్రకారం వీరి నికర ఆస్తుల విలువ ఎంత వుందో తెలిస్తే ఆశ్చర్యపోతారు. మరి ఆ వివరాలు చూద్దాం..సౌత్ ఇండియాలోనే అత్యంత ధనవంతురాలైన నటిగా నయనతార మొదటి స్థానంలో నిలిచారు. 41 ఏళ్ల ఈ 'లేడీ సూపర్ స్టార్' నికర ఆస్తి విలువ ప్రస్తుతం రూ. 200 కోట్లకు పైగానే ఉన్నట్లు సమాచారం. ఇక ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ లిస్టులో చోటు దక్కించుకున్న ఏకైక సౌత్ నటిగా ఆమె రికార్డు సృష్టించారు. ఆమె తర్వాత 'బాహుబలి' ఫేమ్ అనుష్క శెట్టి రూ. 135 కోట్లతో రెండో స్థానంలో ఉన్నారు. స్వీటీ ఒక్కో సినిమాకు రూ. 5 నుంచి 7 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటూ తన హవా కొనసాగిస్తోంది.ఇక మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా, స్టార్ బ్యూటీ సమంత రూత్ ప్రభు ఇద్దరూ దాదాపు సమానమైన ఆస్తులతో తర్వాతి స్థానాల్లో నిలిచారు. తమన్నా నికర ఆస్తి రూ. 110-120 కోట్లు ఉండగా, ఆమె ఒక్కో సినిమాకు రూ. 4 నుంచి 5 కోట్లు వసూలు చేస్తోంది. ఇక సమంత కూడా రూ. 110-120 కోట్ల ఆస్తులతో ఆమెకు గట్టి పోటీనిస్తోంది. సమంత క్రేజ్‌ను బట్టి ఒక్కో ప్రాజెక్టుకు రూ. 3 నుంచి 8 కోట్ల వరకు తీసుకుంటోంది. వీరిద్దరూ సినిమాలతో పాటు బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ ద్వారా కూడా భారీగా సంపాదిస్తున్నారు.ఇక రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న త్రిష కృష్ణన్, కాజల్ అగర్వాల్ కూడా ఈ జాబితాలో టాప్ లో ఉన్నారు. త్రిష ఆస్తుల విలువ రూ. 85 నుంచి 100 కోట్ల మధ్య ఉండవచ్చని అంచనా. ఇక 40 ఏళ్ల కాజల్ అగర్వాల్ కూడా తన టోటల్ కెరీర్‌లో రూ. 85 కోట్ల వరకు ఆస్తులను కూడబెట్టుకున్నారు. అప్పట్లో 'మగధీర' వంటి సినిమాలతో టాప్ రేంజ్‌కు వెళ్లిన కాజల్, పెళ్లయ్యాక కూడా మంచి ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ తన ఆర్థిక స్థితిని పటిష్టంగా ఉంచుకున్నారు.ప్రస్తుతం పాన్-ఇండియా లెవల్లో ఫుల్ డిమాండ్ ఉన్న నటి రష్మిక మందన్న. కేవలం 29 ఏళ్ల వయసులోనే ఆమె రూ. 66 కోట్ల ఆస్తులను సంపాదించారు. 'పుష్ప 2' కోసం రూ. 10 కోట్లు, సల్మాన్ ఖాన్ 'సికిందర్' కోసం ఏకంగా రూ. 13 కోట్లు తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల వివాహం చేసుకున్న రష్మిక, ఈ జాబితాలో అందరికంటే చిన్న వయసులోనే కోట్లకు పడగలెత్తిన నటిగా నిలిచింది. భవిష్యత్తులో ఆమె ఆస్తుల విలువ ఇంకా పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.సౌత్ లేడీ స్టార్స్ తమ కష్టంతో మరియు టాలెంట్‌తో ఈ స్థాయికి చేరుకోవడం నిజంగా అభినందనీయం. కేవలం సినిమాలే కాకుండా వ్యాపార రంగంలో కూడా పెట్టుబడులు పెడుతూ తమ ఆర్థిక భవిష్యత్తును ప్లాన్ చేసుకుంటున్నారు. ఈ జాబితా చూస్తుంటే దక్షిణాది నటీమణుల స్టార్ పవర్ బాలీవుడ్ భామలకు ఏమాత్రం తీసిపోదని అర్థమవుతోంది.

# అక్షయ్ ఖన్నా గెస్ట్ రోల్‌కే అంత తీసుకున్నాడా?

బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించిన మూవీ -ధురంధర్-. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మౌత్ టాక్‌తో రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి సంచలనం సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా సరికొత్త చర్చకు తెరలేపింది. దీంతో ఇప్పుడు దీనికి సీక్వెల్‌గా వస్తున్న -ధురంధర్ 2-పై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఇండియన్ సినిమాల్లో మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్‌గా సినీ లవర్స్ నుంచి సెలబ్రిటీలు సైతం ఎదురు చూస్తున్న ఈ సినిమా మార్చి 19న భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకొస్తోంది.అడ్వాన్స్ బుకింగ్స్‌లో ఇప్పటికే రికార్డుల మోత మొదలు పెట్టింది. కేవలం అడ్వాన్స్ సేల్స్ ద్వారానే వంద కోట్ల మార్కుని దాటడం ట్రేడ్ వర్గాలని షాక్ కు గురి చేస్తోంది. రిలీజ్‌కు ముందే అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా రికార్డులు సృష్టిస్తే రేపు రిలీజ్ తరువాత ఏ స్థాయి సంచలనాలు సృష్టిస్తుందో అంచనా వేయలేకపోతున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీలో రెహమాన్ డకాయత్ క్యారెక్టర్ ప్రధాన హైలైట్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ క్యారెక్టర్ ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం అక్షయ్ ఖన్నా స్వాగ్. తను క్యారెక్టర్‌లో పరకాయ ప్రవేశం చేసి రక్తికట్టించాడా? అనేంతగా రెహమాన్ క్యారెక్టర్‌ని పోషించి అందరిని షాక్‌కు గురి చేశారు.మార్చి 19న రిలీజ్ అవుతున్న సీక్వెల్ లోనూ రెహమాన్ డకాయత్ క్యారెక్టర్ ఉంటుందట. అయితే అది ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌లో వస్తుందని, క్యారెక్టర్ నిడివి కూడా చాలా తక్కువేనని తెలిసింది. ఇంత చిన్న గెస్ట్ రోల్ పోషించడానికి అక్షయ్ ఖన్నా రూ.2.5 కోట్లు ఛార్జ్ చేశాడని తెలిసింది. -ధురంధర్- బ్లాక్ బస్టర్ హిట్ అయిందంటే అది అక్షయ్ ఖన్నా క్యారెక్ట్ వల్లే. రణ్‌వీర్ సింగ్‌కి మించి ఫస్ట్ పార్ట్‌లో అక్షయ్ ఖన్నాదే ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూసిన వాళ్లు ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు.దీంతో ఆయన సెకండ్ పార్ట్ కోసం భారీగా డిమాండ్ చేసే అవకాశం ఉంటుందనే చర్చ జరిగింది. దానికి తగ్గట్టే అక్షయ్ ఖన్నా చిన్న గెస్ట్ రోల్ కోసం ఏకంగా 2.5 కోట్ల పారితోషికాన్ని డిమాండ్ చేయడం ఆయనకు పెరిగిన క్రేజ్‌కు నిదర్శనమని తెలుస్తోంది. ఇక ఈ సీక్వెల్ కోసం రణ్ వీర్ సింగ్ పారితోషికం కింద రూ.50 కోట్లు తీసుకున్నాడట. సంజయ్ దత్ రూ.10 కోట్లు తీసుకున్నారట. ఫస్ట్ పార్ట్‌లోనూ సంజయ్ దత్ క్యారెక్టర్‌కు మంచి ప్రాధాన్యత ఉండటం, సెకండ్ పార్ట్‌లోనూ అంతకు మించి క్యారెక్టర్ నిడివి ఉండటంతో సంజయ్ దత్ సీక్వెల్‌కు రూ.10 కోట్లు డిమాండ్ చేశారట.అర్జున్ రాంపల్ రూ.కోటి తీసుకోగా సారా అర్జున్ కూడా అంతే సరిపెట్టుకుందని తెలిసింది. అయితే మ్యాడీ..మాధవన్ మాత్రం రూ.9 కోట్లు డిమాండ్ చేశాడట. ఇందులో మాధవన్ షో రన్నర్‌గా అజిత్ ధోవల్ క్యారెక్టర్‌లో కీలక పాత్ర చేయడం, సెకండ్ పార్ట్‌లోనూ అధిక ప్రాధాన్యత ఉండటంతో మాధవన్‌కు రూ.9 కోట్లు పారితోషి కం ఇచ్చినట్టుగా తెలిసింది. సీక్వెల్ కు సంబందించిన అత్యంత తక్కువ పారితోషిం తీసుకుంది మాత్రం ఇద్దరే ఇద్దరు ఒకరు అర్జున్ రాంపల్, మరొకరు సారా అర్జున్. వీరిద్దరు చెరో కోటితో సరిపెట్టుకున్నారు.



# అతడు టాలీవుడ్ కి ఎంట్రీ ఇస్తున్నాడా?



మలయాళ చిత్ర పరిశ్రమలో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న విలక్షణ నటుడు శౌబిన్ షాహిర్. -ప్రేమమ్-, -కుంబలంగి నైట్స్-, -మంజుమ్మల్ బాయ్స్- ,-కూలీ- వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితమే. ప్రత్యేకించి -కూలీ-లో పాత్ర సహా మోనిక పాటతో పాన్ ఇండియాలో సంచలనం అయ్యాడు. ఒక్క పాట అతడికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చింది. అప్పటి వరకూ ఎన్నో సినిమాల్లో నటించాడు. కానీ ఏ సినిమా తీసుకురాని ఐడెంటిటీ -కూలీ- చిత్రం తమిళ, తెలుగు భాషల్లో తెచ్చి పెట్టింది. తాజాగా ఈ నయా స్టార్ టాలీవుడ్ ఎంట్రీకి సిద్దమవుతున్నట్లు సమాచారం. ఆ వివరాల్లోకి వెళ్తే మ్యాచో స్టార్ గోపీచంద్ హీరోగా సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలోఓ భారీ హిస్టారికల్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో శౌబిన్ ఓ కీలక పాత్రతో అడుగుపెడుతున్నట్లు వినిపిస్తోంది. ఈ సినిమాలో ఆయన కేవలం ఒక సాధారణ పాత్రలో కాకుండా, కథను మలుపు తిప్పే అత్యంత కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారని వార్తలొస్తున్నాయి. సంకల్ప్ రెడ్డి సినిమాల్లో పాత్రలు ఎంత బలంగా ఉంటాయో చెప్పాల్సిన పనిలేదు. కేవలం హీరో పాత్రను మాత్రమే హైలైట్ చేయడు. పాత్రలో బలాన్ని చెప్పే ప్రయత్నం చేస్తుంటాడు. అతడి సినిమాల్లో ఎంపికయ్యే నటులు కూడా యూనిక్ గా ఉంటారు. రెంగ్యులర్ నటుల్ని తీసుకోడు.పాత్రకు పర్ఫెక్ట్ గా సూటయ్యే వారినే ఎంపిక చేస్తాడు. ఈనేపథ్యంలోనే ఓ రోల్ కి శౌబిన్ అనే ప్రతిభావంతుడిని ఎంచుకుంటున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇక శౌబిన్ విషయానికి వస్తే? శౌబిన్ నటుడిగానే కాకుండా దర్శకుడిగా కూడా ప్రతిభను చాటుకున్నాడు. అతడి నటనలో ఒక సహజత్వం ఉంటుంది. సీరియస్ రోల్స్ అయినా? కామెడీ అయినా? తనదైన శైలిలో పండించగలడు. గోపీచంద్ సినిమాలో ఆయన పోషించబోయే పాత్ర నెగటివ్ షేడ్స్ కలిగి ఉంటుందా? కథానాయకుడికి అండగా నిలిచే పాత్రలో కనిపిస్తాడా అన్నది క్లారిటీ రావాలి.ఏది ఏమైనా ఒక బలమైన నటుడు తెలుగు తెరపైకి రావడం ఆసక్తికరం. నాలుగైదేళ్ల కాలంగా మలయాళ నటులకు తెలుగులో మంచి ఆదరణ లభిస్తోంది. ఫహద్ ఫాజిల్, దుల్కర్ సల్మాన్ బాటలోనే శౌబిన్ కూడా తెలుగులో తన ముద్ర వేస్తాడని విశ్లేషకులు భావిస్తున్నారు. మరి సంకల్ప్ రెడ్డి విజన్ - గోపీచంద్ మాస్ ఇమేజ్ కు తోడు శౌబిన్ షాహిర్ నిజంగా తోడైతే ఎలాంటి మ్యాజిక్ జరుగుతందన్నది చూడాలి. ఈ సినిమా తర్వాత శౌబిన్‌కు తెలుగులో మరిన్ని అవకాశాలు రావడం ఖాయంగా చెప్పొచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM